తెలంగాణ

# జీవగడ్డ

సోమవారం 14.09.2026

ఎడిటర్ : మోటపలుకుల వెంకట్ | డిజిటల్ పత్రిక | TELANGANA JEEVAGADDA | సంపుటి : 1 | సంచిక: 158


ఉమ్మడి కుటుంబ వ్యవస్థకు

## పొన్నం కుటుంబం ఆదర్శం



2..





ఉమ్మడి కుటుంబ వ్యవస్థకు

## పొన్నం కుటుంబం ఆదర్శం


కుటుంబ విలువలను కొత్త తరానికి అందించాలి

శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి

పొన్నం సత్తయ్య జీవన సాఫల్య పురస్కారాల ప్రదానం

ఆస్తులు తరాలకు అందుతాయని, కానీ విలువలు మాత్రమే తరాలను కలుపుతాయని శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి అన్నారు. కుటుంబ బంధాలు బలహీనపడుతున్న ప్రస్తుత పరిస్థితుల్లో ప్రేమ, ఆప్యాయతలతో ముగ్గురు అన్నదమ్ములు ఐక్యంగా కొనసాగుతున్న పొన్నం కుటుంబం సమాజానికి ఆదర్శంగా నిలుస్తోందని కొనియాడారు.



2లో..

## టెక్నాలజీపై గుత్తాధిపత్యం ప్రమాదకరం

సాంకేతికతను, క్రిటికల్ మినరల్స్‌ను ఆయుధాలుగా వాడటం ప్రపంచానికే ముప్పు

బ్రిక్స్ సదస్సు ముగింపు కార్యక్రమంలో మోదీ

క్రిటికల్ మినరల్స్ సరఫరాపై చైనా నియంత్రణ

ఆ దేశాధ్యక్షుడి సమక్షంలోనే ప్రధాని వ్యాఖ్యలు

గ్లోబల్ సౌత్‌కు బ్రిక్స్ కూటమే బలమని వెల్లడి



2లో..

ఆధునిక సాంకేతికతలను, వాటికి అవసరమైన క్రిటికల్ మినరల్స్‌ను ఏదో ఒక్కదేశం లేదా కొన్ని దేశాలు నియంత్రణలో పెట్టుకోవటం ప్రపంచానికి మంచిది కాదని ప్రధాన మంత్రి నరేంద్రమోదీ అన్నారు. ఇతర దేశాలపై ఆధిపత్యం సాధించేందుకు వీటిని ఆయుధాలుగా ఉపయోగించుకోవటం చాలా ప్రమాదకరమని ఆందోళన వ్యక్తంచేశారు. ప్రపంచవ్యాప్తంగా క్రిటికల్ మినరల్స్‌ను చైనా నియంత్రిస్తున్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో ఆ దేశాధ్యక్షుడు షీజిన్‌పింగ్ సమక్షంలోనే మోదీ ఈ వ్యాఖ్యలు చేయటం విశేషం. భూగోళమంతా ఒకే కుగ్రామంగా మారిపోయిన ప్రస్తుత ఆధునిక కాలంలో భూమిపై ఏ మూల ఏ చిన్న దుర్ఘటన జరిగినా అది మొత్తం ప్రపంచంపై ప్రభావం చూపిస్తోందని తెలిపారు. ఇలాంటి పరిస్థితులను ఎదుర్కోవటానికి బ్రిక్స్ కూటమి దేశాల మధ్య మరింత సహకారం, సమన్వయం అవసరమని పేర్కొన్నారు.

# రోశయ్య దూరదృష్టితోనే
# తెలంగాణకు మిగులు బడ్జెట్

## సీఎం రేవంత్‌రెడ్డి

**హైదరాబాద్, సెప్టెంబర్ 13 :** ఆర్యవైశ్యులు సౌమ్యులు, ఆత్మాభిమానం అధికంగా ఉన్న వాళ్లని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. ఆర్యవైశ్యుల్లో చాలామంది పేదలు ఉన్నప్పటికీ.. ఆత్మగౌరవం కోసం పేదలుగా గుర్తింపు తెచ్చుకోవడానికి ఇష్టపడలేదని పేర్కొన్నారు. ఆర్యవైశ్య ఆత్మగౌరవ భవన్‌కు సీఎం రేవంత్‌రెడ్డి ఉప్పల్ భగాయత్‌లో ఆదివారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా దివంగత మాజీ గవర్నర్, మాజీ సీఎం రోశయ్యపై సీఎం రేవంత్‌రెడ్డి ప్రశంసల వర్షం కురిపించారు. రోశయ్య ఎవరినైనా విమర్శిస్తారు కానీ దూషించరని తెలిపారు. రాష్ట్రం విడిపోయినా రోశయ్య విగ్రహం.. హైదరాబాద్‌లో ఉండాలని తాము నిర్ణయించామని వెల్లడించారు. తాను సుదీర్ఘకాలం రాజకీయాల్లో రాణిస్తానని రోశయ్య గుర్తించారని చెప్పారు. ఆర్థిక లావాదేవీల్లో సలహాల కోసం ఆర్యవైశ్యులనే అడుగుతారని తెలిపారు. కష్టాలు, బాధలు ఉన్నా సమాజంలో గౌరవం కోసం జీవిం చేవాళ్లు ఆర్యవైశ్యులని సీఎం రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. 'నేను ఎప్పుడూ ఆర్యవైశ్యుల శ్రేయోభిలాషినే. గ్రామంలో ఎంత పేదవారైనా కనీసం తినడానికి అప్పు ఇచ్చే వాళ్లు ఆర్యవైశ్య సోదరులు. గ్రామంలో ఏ శుభకార్యం ఉన్నా మొదట గుర్తుకు వచ్చేది వీరే. ప్రపంచంలో ఉన్నవి రెండే వృత్తులని.. అవి వ్యవసాయం, వ్యాపారం. మాజీ ముఖ్యమంత్రులు చెన్నారెడ్డి, విజయభాస్కర్ రెడ్డి, వైఎస్ రాజశేఖర్‌రెడ్డిలు గల్లాపెట్టె నిర్వహణ బాధ్యతను ఆర్యవైశ్యులకే ఇచ్చారు. జూన్ 2, 2014న తెలంగాణ ఏర్పాటు సమయంలో రూ.16 వేల కోట్ల మిగులు బడ్జెట్‌తో తెలంగాణ ఏర్పడిందంటే కారణం ఆనాటి ఆర్థిక మంత్రి రోశయ్యనే. ఆయనకు అవకాశం, గౌరవం ఇచ్చింది కాంగ్రెస్ పార్టీనే. శాసన మండలిలో దూకుడు గా నేను మాట్లాడితే రోశయ్య నన్ను పిలిచి ఆవేశం తగ్గించుకుని.. అనుభవంతో ముం దుకు వెళ్తే పైకి వస్తామని నన్ను ఆశీర్వదిం చారు. నన్ను ముందు గుర్తించింది రోశయ్యనే.. ఆయనను విమర్శించే వారు కాదని, తిట్టే వారు కాదని.. రోశయ్య చురకలు వేసేవారు. రాష్ట్రం విడిపోయినా ఆయన గౌరవాన్ని కాపాడాలనే ఉద్దేశంతో హైదరాబాద్ నడిబొడ్డున రోశయ్య విగ్రహం ఏర్పాటు చేశాం' అని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. రోశయ్య విగ్రహం ఏర్పాటుపైన కొంతమంది విమర్శలు చేశారని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. 'నాలుగు దశాబ్దాల క్రితమే నేను హైదరాబాద్‌కు వచ్చాను. మంచైనా, చెడైనా నాది ఇక హైదరాబాద్ అని రోశయ్య అన్నారు. ఆయన మాటలను గౌరవించి విగ్రహాన్ని హైదరాబాద్‌లో ఏర్పాటు చేశాం. ఆర్యవైశ్యులను వివిధ ప్రాంతాల్లో పలు రకాల పేర్లతో పిలుస్తారు. ప్రపంచస్థాయి నాయకుడు ఒకే ఒక్కరూ మహాత్మా గాంధీ. ప్రపంచంలో ఏ దేశం పోయినా గాంధీ గొప్పతనం తెలియని వారు ఉండరు. భారతదేశం నుంచి ప్రపంచస్థాయి నాయకుడిగా ఎదిగిన ఆర్యవైశ్య బిడ్డ మహాత్మా గాంధీ. ప్రపంచస్థాయి నేతగా గుర్తింపు తెచ్చుకున్న గాంధీ కాంగ్రెస్ పార్టీ నాయకుడు కావడం గర్వకారణం. అనేక మంది ఆర్యవైశ్య ప్రముకులు కాంగ్రెస్‌లో కీలక పాత్ర పోషించారు. పొట్టి శ్రీరాములు పోరాటంతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఏర్పడింది. దేశ సమగ్రత కోసం గాంధీ



ప్రాణాలిస్తే, పొట్టి శ్రీరాములు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం కోసం ప్రాణాలు అర్పించారు. ఆర్య వైశ్యులకు రావాల్సిన గుర్తింపు రాలేదు. ఆర్యవైశ్యుల పట్ల మా ప్రభుత్వానికి సంపూర్ణ విశ్వాసం ఉంది. పేదల ఆర్యవైశ్య బిడ్డలకు ఆత్మగౌరవ భవనం సంపూర్ణంగా ఉపయోగపడాలి. రాష్ట్ర ప్రభుత్వం భవన నిర్మాణం కోసం సహాయం అందిస్తుంది. నేను మాట ఇస్తే తప్పకుండా అమలు చేస్తా. కలిసి ఉంటేనే మీకు బలం.. సమైక్యంగా ఒక్కతాటిపై నడిస్తే అందరూ గౌరవిస్తారు. ఆర్యవైశ్యులకు ఒక కార్పొరేషన్ పదవి ఇచ్చాం. కొడంగల్‌లో ఒక మున్సిపాలిటీలో ఆర్యవైశ్య కులానికి చైర్మన్ పదవి ఇచ్చాం.. రాజకీయాల్లో మీ వాటా మీరు తీసుకోవాలి.. కలిసి కట్టుగా ఉన్నప్పుడు ఇది సాధ్యమవుతుంది. ఆర్యవైశ్యులకు ముందు చూపు, జాగ్రత్త వాళ్ల డీఎన్ఏలోనే ఉంది' అని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు.

# టెక్నాలజీపై గుత్తాధిపత్యం ప్రమాదకరం

**సాంకేతికతను, క్రిటికల్ మినరల్స్‌ను ఆయుధాలుగా వాడటం ప్రపంచానికే ముప్పు**
**బ్రిక్స్ సదస్సు ముగింపు కార్యక్రమంలో మోదీ**
**క్రిటికల్ మినరల్స్ సరఫరాపై చైనా నియంత్రణ**
**ఆ దేశాధ్యక్షుడి సమక్షంలోనే ప్రధాని వ్యాఖ్యలు**
**గ్లోబల్ సౌత్‌కు బ్రిక్స్ కూటమే బలమని వెల్లడి**



**ఆధునిక సాంకేతికతలను, వాటికి అవసరమైన క్రిటికల్ మినరల్స్‌ను ఏదో ఒక్కదేశం లేదా కొన్ని దేశాలు నియంత్రణలో పెట్టుకోవటం ప్రపంచానికి మంచిది కాదని ప్రధాన మంత్రి నరేంద్రమోదీ అన్నారు. ఇతర దేశాలపై ఆధిపత్యం సాధించేందుకు వీటిని ఆయుధాలుగా ఉపయోగించుకోవటం చాలా ప్రమాదకరమని ఆందోళన వ్యక్తంచేశారు. ప్రపంచవ్యాప్తంగా క్రిటికల్ మినరల్స్‌ను చైనా నియంత్రిస్తున్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో ఆ దేశాధ్యక్షుడు షీజిన్‌పింగ్ సమక్షంలోనే మోదీ ఈ వ్యాఖ్యలు చేయటం విశేషం. భూగోళమంతా ఒకే కుగ్రామంగా మారిపోయిన ప్రస్తుత ఆధునిక కాలంలో భూమిపై ఏ మూల ఏ చిన్న దుర్ఘటన జరిగినా అది మొత్తం ప్రపంచంపై ప్రభావం చూపిస్తోందని తెలిపారు. ఇలాంటి పరిస్థితులను ఎదుర్కోవటానికి బ్రిక్స్ కూటమి దేశాల మధ్య మరింత సహకారం, సమన్వయం అవసరమని పేర్కొన్నారు.**

న్యూఢిల్లీ, సెప్టెంబరు 13: ఆధునిక సాంకేతికతలను, వాటికి అవసరమైన క్రిటికల్ మినరల్స్‌ను ఏదో ఒక్కదేశం లేదా కొన్ని దేశాలు నియంత్రణలో పెట్టుకోవటం ప్రపంచానికి మంచిది కాదని ప్రధాన మంత్రి నరేంద్రమోదీ అన్నారు. ఇతర దేశాలపై ఆధిపత్యం సాధించేందుకు వీటిని ఆయుధాలుగా ఉపయోగించుకోవటం చాలా ప్రమాదకరమని ఆందోళన వ్యక్తంచేశారు. ప్రపంచవ్యాప్తంగా క్రిటికల్ మినరల్స్‌ను చైనా నియంత్రిస్తున్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో ఆ దేశాధ్యక్షుడు షీజిన్‌పింగ్ సమక్షంలోనే మోదీ ఈ వ్యాఖ్యలు చేయటం విశేషం. భూగోళమంతా ఒకే కుగ్రామంగా మారిపోయిన ప్రస్తుత ఆధునిక కాలంలో భూమిపై ఏ మూల ఏ చిన్న దుర్ఘటన జరిగినా అది మొత్తం ప్రపంచంపై ప్రభావం చూపిస్తోందని తెలిపారు. ఇలాంటి పరిస్థితులను ఎదుర్కోవటానికి బ్రిక్స్ కూటమి దేశాల మధ్య మరింత సహకారం, సమన్వయం అవసరమని పేర్కొన్నారు. రెండురోజుల బ్రిక్స్ శిఖరాగ్ర సమావేశాల్లో భాగంగా ఆదివారం జరిగిన ముగింపు కార్యక్రమంలో మోదీ మాట్లాడారు. 'మన నేపథ్యాలు భిన్నమైనవి కావచ్చు.. కానీ, పరస్పర సహకారంతో అభివృద్ధి సాధించి మానవత్వాన్ని వికసింపజేస్తున్నాం. మనలోని భిన్నత్వమే మన గుర్తింపు.. మన మధ్య ఉన్న సహకారమే మనకు ప్రేరణ. మన ప్రగతి మొత్తం మానవాళికి ఉపయోగకరం. బ్రిక్స్ కూటమి అధ్యక్ష హోదాలో భారత్ స్థితిస్థాపకత, ఆవిష్కరణ, సహకారం, సుస్థిరత అనే నాలుగు అంశాలు మూలస్తంభాలుగా ప్రపంచ వృద్ధిని ఆకాంక్షిస్తోంది. బ్రిక్స్ ద్వారా జరిగే ఈ వృద్ధి మొత్తం దక్షిణార్ధగోళానికి ప్రయోజనం కలిగిస్తుంది. ప్రస్తుతం ప్రపంచంలో అనేకచోట్ల ఉద్రిక్తతలు, ఘర్షణలు పెరుగుతున్నాయి. ఇవి సామాన్య ప్రజలపై దీర్ఘకాలంపాటు దుష్ప్రభావం చూపిస్తున్నాయి. మహమ్మారి వ్యాధులు, ప్రకృతి విపత్తులు, సప్లైచైన్‌లో అడ్డంకులు ఆర్థిక వృద్ధిని అడ్డుకుంటున్నాయి. ఈ విపత్తులను ముందుగానే గుర్తించటం, వాటిపై పోరాటం చేయటంలో అన్ని దేశాలకు సమాన ప్రాధాన్యం ఉండాలి. ఇందుకోసం ప్రతిపాదించిన బ్రిక్స్ సమగ్ర ముందస్తు హెచ్చరికల వ్యవస్థకు భారత్ మద్దతు తెలుపుతోంది. బ్రిక్స్ లాజిస్టిక్స్ సప్లైచైన్ కోఆపరేషన్ నెట్‌వర్క్ కూటమి దేశాల మధ్య సప్లైచైన్ మరింత సమర్థంగా పనిచేయటానికి ఉపయోగపడుతుం ది. బ్రిక్స్ ఇంక్యుబేషన్ నెట్‌వర్క్ సభ్యదేశాల స్టార్టప్‌లను అనుసంధానించటంలో కీలకంగా మారుతుంది. ఆవిష్కరణలను ప్రోత్సహించేందుకు బ్రిక్స్ స్టార్టప్ ఇన్నోవేషన్ ఫండ్‌ను ప్రతిపాది స్తున్నాం. బ్రిక్స్ కనెక్ట్ కార్యక్రమం ద్వారా సభ్య దేశాల మధ్య మానవ వనరుల నైపుణ్యాభివృద్ధి, ఉపాధి కల్పన, శ్రామిక శక్తిలో మహిళల వాటాను పెంచటం సాధ్యమవుతుంది' అని మోదీ పేర్కొన్నారు. మోదీ ప్రసంగిస్తున్న సమయంలో చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్ ఇబ్బంది పడటంతో మోదీ తన ప్రసంగాన్ని కొద్దిసేపు ఆపారు. ప్రసంగం ప్రారంభమైన 4నిమిషాల తర్వాత జిన్‌పింగ్ ఇబ్బందిగా కదలటం మోదీ గమనించి 'అంతా ఓకేనా?' అని ట్రాన్స్‌లేటర్‌ను అడిగారు. అటు నుంచి వెంటనే సమాధానం రాకపోవటంతో కొద్ది క్షణాల తర్వాత మళ్లీ అదే ప్రశ్న అడిగారు. ఆ తర్వాత తన ప్రసంగాన్ని కొనసాగించారు. మోదీ ప్రసంగం ట్రాన్స్‌లేషన్‌లో సాంకేతిక ఇబ్బంది వల్లనే జిన్‌పింగ్ ఇబ్బంది పడినట్లు సమాచారం.

## గణేష్ నిమజ్జనంలో
# డీజేలకు అనుమతి లేదు

**జైపూర్, సెప్టెంబర్ 13 (జీవగడ్డ):**

గణేష్ నిమజ్జన ఉత్సవాల సందర్భంగా శబ్ద కాలుష్యానికి తావు లేకుండా, ప్రశాంత వాతావరణంలో శోభాయాత్రలను నిర్వహించుకోవాలని జైపూర్ ఎస్సై భూమేష్ సూచించారు. నిమజ్జనంలో డీజేల వినియోగంపై పూర్తి నిషేధం ఉందన్న ఆయన, ఆదివారం మండల పరిధిలోని డీజే యజమానులకు పోలీసు స్టేషన్‌లో ముందస్తు బైండోవర్ నిర్వహించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉత్సవాలను విజయవంతం చేయడానికి పోలీసు శాఖకు పూర్తి స్థాయిలో సహకరించాలని కోరారు. పోలీసుల ఆదేశాలను ఉల్లంఘించి నిబంధనలకు విరుద్ధంగా డీజేలు ఏర్పాటు చేస్తే డీజే యజమానులతో పాటు నిర్వాహకులపై కూడా చట్టపరమైన కఠిన చర్యలు తప్పవని ఎస్సై ఈ సందర్భంగా స్పష్టమైన హెచ్చరికలు జారీ చేశారు.



## ఉమ్మడి కుటుంబ వ్యవస్థకు
# పొన్నం కుటుంబం ఆదర్శం

**కుటుంబ విలువలను కొత్త తరానికి అందించాలి**
**శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి**
**పొన్నం సత్తయ్య జీవన సాఫల్య పురస్కారాల ప్రదానం**

**ఆస్తులు తరాలకు అందుతాయని, కానీ విలువలు మాత్రమే తరాలను కలుపుతాయని శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి అన్నారు. కుటుంబ బంధాలు బలహీనపడుతున్న ప్రస్తుత పరిస్థితుల్లో ప్రేమ, ఆప్యాయతలతో ముగ్గురు అన్నదమ్ములు ఐక్యంగా కొనసాగుతున్న పొన్నం కుటుంబం సమాజానికి ఆదర్శంగా నిలుస్తోందని కొనియాడారు.**



**రవీంద్రభారతి, సెప్టెంబరు 13 :** ఆస్తులు తరాలకు అందుతాయని, కానీ విలువలు మాత్రమే తరాలను కలుపుతాయని శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి అన్నారు. కుటుంబ బంధాలు బలహీనపడుతున్న ప్రస్తుత పరిస్థితుల్లో ప్రేమ, ఆప్యాయతలతో ముగ్గురు అన్నదమ్ములు ఐక్యంగా కొనసాగుతున్న పొన్నం కుటుంబం సమాజానికి ఆదర్శంగా నిలుస్తోందని కొనియాడారు. పొన్నం సత్తయ్య గౌడ్ 16వ వర్ధంతిని పురస్కరించుకుని పొన్నం సత్తయ్య చారిటబుల్ ట్రస్ట్, తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ సంయుక్త ఆధ్వర్యంలో ఆదివారం రవీంద్రభారతిలో 'జీవన సాఫల్య పురస్కారాలు–2026' వేడుకను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి టీపీసీసీ అధ్యక్షుడు బి. మహేశ్ కుమార్ గౌడ్, మంత్రులు పొన్నం ప్రభాకర్, జూపల్లి కృష్ణారావు, వివేక్, అడ్లూరి లక్ష్మణ్ తదితరులతో కలిసి గుత్తా సుఖేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై అవార్డులను ప్రదానం చేశారు. ఈ ఏడాది వ్యవసాయ రంగంలో కోదండరెడ్డి, సాహిత్య రంగంలో వెలిచాల కొండల్ రావు, జానపద కళారంగంలో గొట్టె కనకవ్వకు జీవన సాఫల్య పురస్కారాలను అందజేశారు. సత్కార గ్రహీతలకు జ్ఞాపికతో పాటు రూ.50వేలు అందజేశారు. ఈ సందర్భంగా సుఖేందర్ రెడ్డి మాట్లాడుతూ ఉమ్మడి కుటుంబ విలువలను కొత్త తరానికి అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. మంత్రి పొన్నం మాట్లాడుతూ.. రైతు కుటుంబంలో పుట్టిన తమకు వ్యవసాయం విలువ తెలుసని, తండ్రి చూపిన బాటలోనే సామాజిక బాధ్యతతో ఈ కార్యక్రమాన్ని కొనసాగిస్తున్నామన్నారు.

# మట్టి వినాయకులను పూజిద్దాం

**కందుల సంధ్యారాణి ఆధ్వర్యంలో మట్టి వినాయకుల పంపిణీ**

**జీవగడ్డ : గోదావరిఖని,సెప్టెంబర్, 13.**



పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలనే ఉద్దేశంతో మట్టి వినాయకులను పూజించి పర్యావరణాన్ని కాపాడాలని బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు కందుల సంధ్యారాణి పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా కందుల సంధ్యారాణి ఆధ్వర్యంలో గోదావరి ఖని ప్రధాన చౌరస్తాలో మట్టి వినాయకుల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రజలకు మట్టి వినాయ కుల వల్ల కలిగే పర్యావరణ ప్రయోజనాలను వివరించి, ప్రతి ఒక్కరూ మట్టి విగ్రహాలను వినియోగించాలని అవగాహన కల్పించారు. రసాయనాలతో తయారు చేసిన విగ్రహాలను చెరువులు, నదుల్లో నిమజ్జనం చేయడం వల్ల నీటి కాలుష్యం పెరిగి జలచరాలకు, పర్యా వరణానికి తీవ్ర నష్టం జరుగుతుందని ఆమె తెలిపారు. అందుకే పర్యావరణహితమైన మట్టి వినాయకులను పూజించడం ద్వారా మన సంస్కృతిని కాపాడటంతో పాటు ప్రకృతిని కూడా రక్షించుకోవచ్చని అన్నారు. మట్టి వినాయకులను పూజిద్దాం. నీటి కాలుష్యాన్ని నివారిద్దాం. పర్యావరణాన్ని కాపాడుదాం" అనే సందేశాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని కందుల సంధ్యారాణి తెలిపారు. ప్రజలు, యువత, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని మట్టి వినాయకులను స్వీకరిం చి పర్యావరణ పరిరక్షణకు తమ వంతు సహకారం అందించాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో జనగామ మండల అధ్యక్షులు గుండబోయిన భూమయ్య, లక్ష్మీనగర్ మండల అధ్యక్షులు ఊరగొండ అపర్ణ మరియు బిజెపి లేబర్ సెల్ పెద్దపెల్లి జిల్లా కన్వీనర్, తడగొండ నరసయ్య, బిజెపి పెద్దపల్లి జిల్లా మహిళా మోర్చా ఉపాధ్యక్షురాలు ఎల్తూరి సరిత నాయకులు కొట్టే నరేష్, అందే రాజ్ కుమార్ చారి, సాతిరి గంగరాజు, కొమ్మల స్వామి, జక్కుల ప్రవీణ్--పద్మ, ఎల్తూరి రాజయ్య, పాకాల నరసింహారెడ్డి, హనుమాన్ల వెంకటేష్, అంకరి భరత్,మిస వికాస్ , లింగాల శంకర్, నిహారిక తదితరులు పాల్గొన్నారు.